www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -187 బుధవారం18 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## కన్నుల పండువగా గణేశ్ నిమజ్జనం

2లో.

- గంగమ్మ ఒడిలో సేదతీరిన మహాగణపతి
- భక్తుల కోలాహలంతో సందడిగా సాగరతీరం
- భారీగా తరలివచ్చి నిమజ్జనాన్ని వీక్షించిన జనం
- ప్రత్యేక చర్యలతో సమయానికే నిమజ్జనోత్సవం

# పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం

## ప్రజాపాలనోత్సవంలో సిఎం రేవంతరెడ్డి



- నియంత పాలనలో మగ్గిన తెలంగాణ
- పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం
- మాది ఫామ్‌మౌజ్ పాలన కాదు
- అమరుల స్థూపం వద్ద నివాళి..
- పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ



హైదరాబాద్, సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
గడిచిన పదేళ్ల నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు

మిగతా 2లో.

## చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి



- ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ
- రైతుబంధు వెంటనే ఇచ్చి నిజాయితీ చూపండి
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కెటిఆర్

హైదరాబాద్ సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుందంటూ ఎద్దేవా చేశారు. మీకు చేతనైతే హామీలు అమలు చేయండి.. 420 అడ్డగోలు హామీలు అమలు చేయండి.

మిగతాది 2లో...

# ఢిల్లీ సీఎంగా అతిశి

- ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ఆప్
- ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్
- లెఫ్టినెంట్ గవర్నర్‌కు రాజీనామాను సమర్పించిన కేజ్రీవాల్
- నూతన శాసన సభా పక్ష నేతగా అతిశీ ఎంపికైనట్లు వెల్లడి
- మరో వారం రోజుల్లో సీఎంగా ప్రమాణం చేయనున్న అతిశీ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
దిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో..ఆయన స్థానంలో అతిషీని తదుపరి సిఎంగా ఆప్ నేతలు ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని అరవింద్ కేజీవ్రాల్ ప్రకటించిన నేపథ్యంలో తర్వాత సిఎంగా ఎవరు బాధ్యతలు తీసుకుంటారనే ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి అతిషిని ఢిల్లీ కొత్త సిఎంగా కేజీవ్రాల్ ప్రకటించారు. సిఎంగా ఆతిషి బాధ్యతలు చేపడతారని ఆయన వెల్లడించారు. సిఎంగా ఎవరిని నియమించాలని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కేజీవ్రాల్ చర్చించారు. అనంతరం శాసనసభా పక్ష సమావేశంలో మంత్రి అతిషి పేరును ప్రతిపాదించారు కేజీవ్రాల్. ఈ ప్రతిపాదనకు శాసనసభాపక్షం ఆమోదం తెలిపింది.

మిగతాది 2లో...




4లో.

## తెలంగాణకు కొత్త ఎన్నికల కమిషనర్

- ఈ నెల 8న ముగిసిన ప్రస్తుత ఎన్నికల కమిషనర్ పార్థసారధి పదవీకాలం
- ఆయన స్థానంలో రాణి కుముదినిని నియమించిన ప్రభుత్వం
- ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తర్వులు

# తెలంగాణ చరిత్రను కనుమరుగు చేశారు



హైదరాబాద్ : సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
తెలంగాణ వాస్త వ చరిత్రను గత పాలకులు కనుమరుగు చేశారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి శాఖ జి.కిషన్ రెడ్డి విమర్శించారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ చరిత్ర, విమోచన దినోత్సవం ప్రత్యే కత గురించి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. బిఆర్ఎస్, కాం గ్రెస్ పార్టీలు రెండూ కూడా రజాకార్ల వారసత్వ పార్టీలలేనని వ్యాఖ్యానించారు. ఎంతోమంది పోరాట యోధులు, సాధారణ ప్రజానీకాన్ని పొట్టనబెట్టుకున్న రజాకర్ల దురాగతాలు, నిజాం ప్రభు వు అరాచకాలకు తెరదించిన రోజే తెలంగాణ విమోచన దినోత్సవమని అన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే కొంచెం ఆలస్యంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం అయిన తర్వాత తెలంగాణకు నిజాం నవాబు నుంచి విముక్తి కలి గి నిజమైన స్వాతంత్ర్యా న్ని పొందిందని జి.కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన 'తెలంగాణ వి మోచన దినోత్సవ' వేడుకల్లో కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
తొలుత కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి, భద్రతా బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అంతకు ముందు అమర జవాన్ల స్తూపానికి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హాజరు కావాల్సి ఉండగా కశ్మీర్ ఎన్నికలు కారణంగా హాజరు కాలేదు. కిషన్ రెడ్డి మాట్లాడు తూ నిజాంపై వేలా ది మంది ప్రజలు వీరోచితం గా పోరాటం చేసి, ప్రజల బలిదానాలు, త్యాగాల తర్వాత తెలంగాణకు స్వా తంత్ర్యం వచ్చిందన్నారు. రజకార్ల మెడలు వంచడంలో దివంగత మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ ది సాహసోపేత పాత్ర అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## అక్టోబరు 1 వరకు బుల్డోజర్ చర్యలు వద్దు



2లో.

- దేశవ్యాప్తంగా బుల్డోజర్ సంస్కృతిపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- పలు రాష్ట్రాల్లో నేరస్తులు, సంఘ వ్యతిరేక శక్తుల ఇళ్ల కూల్చివేత
- బుల్డోజర్ న్యాయం పేరిట చర్యలను నిరసిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు
- విచారణ చేపట్టిన ద్విసభ్య ధర్మాసనం

# పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత





సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శు భాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

# ఢిల్లీ సీఎంగా అతిశి

(మొదటి పేజీ తరువాయి)

ఇక, మంగళవారం సాయంత్రం కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. సాయంత్రం లెఫ్ట్ నెంట్ గవర్నర్ ను కలిసి తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేయనున్నారు. సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రజలు తనకు సర్టిఫికెట్ ఇచ్చేంతవరకూ ముఖ్యమంత్రి పదవిలో ఉండబోనని స్పష్టంచేశారు. సీఎం కుర్చీ నుంచి దిగిపోయి.. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి ప్రజల్లో తన విశ్వసనీయతను పరీక్షించుకుంటా నని ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ గతవారమే తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ క్రమంలోనే మంగళవారం కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయనున్నారు. ఈమేరకు లెఫ్టనెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనాను కలిసేందుకు ఆయన అపాయింట్‌మెంట్ కోరగా సాయంత్రం 4.30 గంటలకు సమయం కేటాయించినట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించిన తర్వాత.. కొత్త సీఎంగా ఆతిశీ పేరును ఆప్ ఎమ్మెల్యేలు గవర్నర్‌కు సమర్పించనున్నారు. సెప్టెంబరు 26-27 తేదీల్లో దిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఆ సమావేశాల్లోనే ఆతిశీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. ఈసారి డిప్యూటీ సీఎంగా ఎవరినీ ప్రకటించే అవకాశాలు లేవని తెలుస్తోంది. దిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే నవంబరులోనే మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండు చేస్తున్నారు. అయితే, ఎన్నికల సంఘం మాత్రం ముందస్తుకు సుముఖంగా లేదని తెలుస్తోంది. ఫిబ్రవరిలోనే ఈసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం.కాగా, మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ ఇటీవలే బెయిల్ పై విడుదలయ్యారు. అయితే, బెయిల్ మంజూరు చేస్తూ.. సిఎం కార్యాలయానికి వెళ్లకూడదని, అధికారిక్గ ÷ల్స్ పై సంతకం చేయకూడదని కేజ్రీవాల్ ను సుప్రీం కోర్టు ఆదేశించింది. దీంతో కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేతనైతే రైతుబందు ఇవ్వండి వానాకాలంకు 14 రోజులే మిగిలింది. చేతనైతే కరెంటు సరిగా ఇవ్వండి. చేతనైతే పింఛన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. రేవంత్ రెడ్డి చేతనైతే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ హితవుపలికారు. పోలీస్ బండ్లల్లో డీజిల్ పోయడానికి నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు. రామగుండంలో రూ.2 కోట్లు డీజిల్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. అక్కడ బంకు వాళ్లు పోలీస్ బండ్లకు డీజిల్ పోయడం లేదని తెలిపారు. ఇంకో 14 రోజుల్లో వర్షాకాలం ముగుస్తుందని.. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4000 అన్నారు అది లేదని.. మహిళలకు రూ. 2500 అన్నారని.. చేతనైతే అది ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు అని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అన్నారని... 9 నెలలు అయిపోయిందని ఉద్యోగాల ప్రస్తావన లేదని... చేతనైతే ఇవ్వని చేసి చుపెట్టాలన్నారు. ఈ రాష్ట్రంలో ఇంతవరకు పాలన అనేది లేదని..కానీ రేవంత్ రెడ్డి ఇవాళ ప్రజపాలన దినోత్సవం జరుపుతున్నారని మాజీ మంత్రి మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులు విష ఆహారం తిని అవస్థలు పడుతున్నారని తెలిపారు. గురుకుల విద్యార్థినులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గురుకుల టీచర్లను 2500 మందిని తీసీ పక్కన పెట్టారన్నారు. రాష్ట్రంలో పారిశు ధ్యం పడకేసిందని.. ఎక్కడ చూసినా చికెన్ గున్యాలు, డెంగ్యూలు, విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. పల్లెల్లో ప్రజలు దోమల బారిన పడుతున్న పిచికారి లేదన్నారు. హోంగార్డులకి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో హెల్త్ ఎమ్జంగ÷న్సీ పెట్టే విధంగా పరిస్థితి ఉందన్నారు. ఏ ఇంట్లో చూసినా పిల్లలు జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉంటే ఇవన్నీ పట్టించుకోకుండా కేవలం కేసీఆర్‌ను బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవైపు సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు కేటీఆర్ పిలునిచ్చిన విషయం తెలిసిందే. ముందుగా తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు కేటీఆర్. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు హాజరయ్యారు.

# అక్టోబరు 1 వరకు బుల్డోజర్ చర్యలు వద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:

దేశవ్యాప్తంగా బుల్డోజర్ సంస్కృతిపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ముందస్తు అనుమతులు లేకుండా బుల్డోజర్ చర్యలు వద్దని స్పష్టం చేసింది. అక్టోబరు 1 వరకు బుల్డోజర్ చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది. అయితే, ఫుట్ పాత్ లు, రహదారుల ఆక్రమణలు, రైల్వే లైన్లు, జలవనరుల ఆక్రమణలపై చర్యలు తీసుకోవచ్చని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో, ముఖ్యంగా యూపీ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో సంఘ వ్యతిరేక శక్తులు, నేరగాళ్ల ఇళ్లను ప్రభుత్వాలు బుల్డోజర్లతో కూల్చివేస్తున్న ఉదంతాలు పెరుగుతున్నాయి. బుల్డోజర్ చర్యలకు వ్యతిరేకంగా జమాత్ ఉలేమా హింద్, తదితరులు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ లతో కూడిన సుప్రీం ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. కూల్చివేతలకు ముందు నోటీసులు ఇవ్వాలని, నిబంధనలకు విరుద్ధంగా కూల్చినట్టయితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని పిటిషనర్లు కోర్టును కోరారు. కూల్చివేతలు ఆపేస్తే, ఆక్రమణల తొలగింపు ఆలస్యం అవుతుందన్న ప్రభుత్వ వాదనలను ద్విసభ్య ధర్మాసనం తోసిపుచ్చింది. యూపీ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. 'బుల్డోజర్ న్యాయం' పేరిట చర్యలు చేపట్టడం హీరోయిజం అనిపించుకోదని, అక్టోబరు 1 వరకు కూల్చివేతలు ఆపినంత మాత్రాన కొంపలు మునిగిపోయే పరిస్థితులు ఏర్పడవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబరు 1కి వాయిదా వేసింది.

# కన్నుల పండుగగా నిమజ్జనం



**గంగమ్మ ఒడిలో సేదతీరిన మహాగణపతి**

**భక్తుల కోలాహలంతో సందడిగా సాగరతీరం**

**భారీగా తరలివచ్చి నిమజ్జనాన్ని వీక్షించిన జనం**

**పోలీసుల ప్రత్యేక చర్యలతో సమయానికే నిమజ్జనోత్సవం**



**హైదరాబాద్,సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:**

కోలాటాలు..భజనలు..తీన్మార్ స్టెప్పులు.. భాజాభజంత్రీలు...గణపతి బొప్పా మోరియా అంటూ భక్తుల నినాదాల మధ్యగణెళిశ్ నిమజ్జనం సందడిగా సాగింది. హుస్సేన్ సాగర్ పరిసరాలు పులకించాయి. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ క్రమంలో అనుకున్న సమయానికే ఖైరతాబాద్ మహా గణెళిశుడి విగ్రహ నిమజ్జనం అంగరంగా వైభవంగా జరిగింది. జయజయధ్వానాల మధ్య అంతిమ పూజలు అందుకున్న ఖైరతాబాద్ మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మంగళవారం ఒంటిగంటన్నరకు పూర్తయ్యింది. ట్యాంకుబండ్‌పై నాలుగో నెంబర్ క్రేన్ ద్వారా బడా గణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి కోసం హైదరాబాద్ నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తాయి. మహాగణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. బడా గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు. మంగళవారం ఉదయం నుంచి ఖైరతాబాద్ గణెళిషుడి శోభాయాత్ర అట్టహాసంగా, కన్నుల పండుగలా జరిగింది. గత సంవత్సరం నుంచి ఖైరతాబాద్ నిమజ్జన కార్యక్రమం ముందుగానే జరుపుతున్నారు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గణెష్ నిమజ్జనంలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారు. పబ్లిక్ గా వేలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుతున్నాయి. మరోవైపు, గణెష్ నిమజ్జనం ఉత్సవాల సందర్భంగా అర్ధరాత్రి వరకూ ఎంఎంటీఎస్ రైళ్ల అదనపు సర్వీసులను ద.మ రైల్వే నడపనుండగా.. ఆర్టీసీ సైతం ప్రత్యేక బస్సులు నడపనుంది. అర్ధరాత్రి 2 గంటల వరకూ మెట్రో సర్వీసులు నడుస్తాయని అధికారులు వెల్లడించారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం18 సెప్టెంబర్ 2024

# విఘ్నేశ్వరుని లడ్డును కైవసం చేసుకున్న కోరమని హరి భూషణ్ పటేల్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):మంగళవారంరోజు షాద్ నగర్ పట్టణంలోని తిరుమల కాలనీలో 11 రోజులు పూజలు అందుకున్న విగ్నేశ్వరుడి లడ్డు వేలంపాటలో 68 వేలకు 10వ వార్డు సీఎస్కే గ్రీన్ విల్లాస్ కాలనీనివాసులు షాద్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కోరమని హరి భూషణ్ పటేల్ తీసుకోవడం జరిగింది.

## సుల్తాన్ పల్లి ప్రగతి యూత్ అసోసియేషన్ లడ్డు లక్ష నలభై వేలకు

# కైవసం చేసుకున్న కుమ్మరి కృష్ణ..

### లడ్డును దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది.. : కుమ్మరి కృష్ణ..



ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 17, రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల సుల్తాన్ పల్లి గ్రామ ప్రగతి యూత్ అసోసియేషన్ గణపతి లడ్డు (1,40,000) ఒక లక్ష నలభై వేల రూపాయలకు కుమ్మరి కృష్ణ లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ నేపద్యంలో వినాయక ఉత్సవ కమిటీ నేతలు లడ్డూను దక్కించుకున్న కుమ్మరి కృష్ణ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సుల్తాన్ పల్లి ప్రగతి యూత్ అసోసియేషన్ గణపతి మండపంలో ప్రతిష్టించిన వినాయకుడి కి గడిచిన పదకొండు రోజులుగా భక్తులు కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో కాలనీలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. అయితే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం నిమజ్జనం వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. నిమజ్జనానికి ముందు వినాయకుడి లడ్డూను వేలం ద్వారా విక్రయించారు. అనంతరం వినాయకుడిని శోభాయాత్ర ద్వారా వినాయకుడిని ఊరేగింపుగా తరలించి ఘనంగా నిమజ్జనం చేశారు.

# గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనానికి స్వాగతం ఏర్పాటు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): గణేష్ ఉత్సవ సమితి మున్సిపాలిటీ సిటీ కేబుల్ ఆధ్వర్యంలో ఎరుపాటు చేసిన గణేష్ నిమజ్జనం కార్యక్రమం లో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ బండారి రమేశ్ మున్సిపల్ చైర్మన్ కొందుంటినరేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబాయ్య చెందిమహేందర్ రెడ్డి కృష్ణారెడీ వంశీ కృష్ణ లక్ష్మణ్ బాలబ్రాహ్మచారీ లయన్ కమధనం సుధాకర్ బొబ్బిలి సుధాకర్ రెడ్డి బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రాము రవి తదితర హిందూ బంధు నాయకులు పాల్గొన్నారు.

# సరూర్ నగర్ మినీ ట్యాంక్ బండ్ లో డాక్టర్స్ కాలనీ వినాయక నిమజ్జనం..

### పాల్గొన్న వక్కలంక శ్రీనివాసరావు కాలనీవాసులు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):సెప్టెంబర్ 17:
డాక్టర్స్ కాలనీలోని గణేషుని నిమజ్జన కార్యక్రమం సరూర్ నగర్ సాగరములో నిమజ్జనం జరిగింది. సాగర్ దగ్గర క్రేన్ తో కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావుతో కలిసి మహిళా మండలి సభ్యులు మమత, సరిత,నిత్య,సునీత, సీత,సంధ్య,రాధిక, రమ,వాణి రేణుక, రజని,లక్ష్మి,శిరీష, నీరజ,పద్మ,నిర్మల తదితరులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశ్వప్రియనేత నరేంద్రమోదీ..

## భారతదేశ ప్రజల కలలు సాకారం చేస్తున్న మోదీ..

### మనదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు మోదీ.. : "నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):ప్రతినిధి,రాము, మంగళవారం రోజు భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా, బీజేపీ పట్టణ అధ్యక్షులు హరిభూషన్ ఆధ్వర్యంలో షాద్ నగర్ స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు,అలాగే ఇతర రోగులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, చెంది మహేందర్ రెడ్డి,పాతపల్లి కృష్ణా రెడ్డి,వంశీ కృష్ణ,ప్యాట అశోక్,రంగయ్య గౌడ్, శ్యాం సుందర్ తదితరులు ఉచితంగా పండ్లు,బ్రెడ్ లను అందజేశారు
బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవ కార్యక్రమాల్లో బాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని,మొత్తం దేశంలో ఈ సేవా కార్యక్రమాలు వారం రోజులు జరుగుతాయని తెలిపారు.
నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,నరేంద్రమోదీ గుజరాత్ కు ముఖ్యమంత్రి గా పనిచేసి అభివృద్ధిని ఈ దేశానికి ఒక మాడల్ గా చూపిస్తూ,గత పది సంవత్సరాలుగా భారతదేశాన్ని పరిపాలన చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే శక్తి వంతమైన దేశంగా ఈ దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టారు.దేశంలోని పేద ప్రజల కళలను సాకారం చేస్తూ బడుగు బలహీనర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి దిశగా ఈ దేశాన్ని నడిపిస్తున్నారుఅవినీతి రహితంగా సుపరిపాలన అందిస్తూ ఈ రోజు భారత దేశాన్ని ఐదోవ ఆర్థిక శక్తిగా తయారుచేసి భవిష్యత్తు లో ఇంకా ఈ దేశంలోని యువతకు మహిళలకు, రైతులకు,అభివృద్దే ఎజెండా గా పనిచేస్తూ ఈ దేశానికి సేవకుడిగా పనిచేస్తున్న నాయకుడు నరేంద్రమోదీ
మూడో సారి ప్రధాని అయ్యాక అనేక సహసోపిత నిర్ణయాలు తీసుకుంటూ దేశ పురోగభివృద్ధి కోసం పనిచేస్తున్నాడుకరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఈ దేశాన్ని కాపాడుకుంటూ ఒక స్థిరమైన అభివృద్ధిని ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ముందుకు పోతున్న నాయకుడు మోదీ కాబట్టి ఆయన ఎప్పుడూ ఆయురారోగ్యాలతో వుండాలని మనందరం ఆయన మార్గదర్శనం లో పని చేయాలని పిలుపునిచ్చారు.
అందే బాబయ్య మాట్లాడుతూ, బడుగు బహీనవర్గాల నాయకుడు నరేంద్రమోదీ,పేదల కష్టాలు తెలిసిన నాయకుడు మోదీని ఆయన క్రమశిక్షణ అకుంఠిత దీక్ష తో పనిచేసే నాయకుడు శ్రీ నరేంద్రమోదీని,అందుకే చాయి అమ్మే వ్యక్తి కొడుకు కూడా దేశ ప్రధాని కాగలడు అని నిరూపించిన వ్యక్తి మోదీ,అందుకే ఆయనను అదర్శంగా తీసుకోవాలని,ఆయన పరిపాలన ఈ దేశానికి ఎంతో అవసరం అని అందుకే ఆయన నిండు నూరేళ్ళు బ్రతకాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జంబల నరసింహ జి.బాల్ రెడ్డి బీజేపీ నాయకులు నక్కల మల్ళీ,నందు ఉపాధ్యక్షులు మల్చలం రాము రంగన్న గౌడ్ శ్రీహరి దిండి గోపాల్ కోటి శంకర్ పాల్గొన్నారు.

# తెలంగాణలో కులగనన న్యాయబద్ధంగా జరగాలి..

### కాపు కార్పొరేషన్ కు మూడు వేల కోట్ల నిధులు కేటాయించాలి..

### నామినేటెడ్ పోస్టుల్లో కాపులకు ప్రాధాన్యత కల్పించాలి..

### మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు..



ప్రజావినికిడి, (కోదాడ):సెప్టెంబర్ 17:
రాష్ట్ర ప్రభుత్వం కులగననను న్యాయబద్ధంగా చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య ఆదేశాల మేరకు మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేవియర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగనన చేపడుతున్న సందర్భంగా సర్వేను న్యాయబద్ధంగా చేసి అన్ని కులాల సంబంధించిన వివరాలను సమగ్రంగా చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులకు ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు సుమారు 60 లక్షల మంది 20% పైన ఉన్నారని అన్నారు. మున్నూరు కాపుల సంఖ్య బలాన్ని నిర్ధారించేందుకు గ్రామ, పట్టణ,మండల, నియోజకవర్గ,జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మున్నూరు కాపుల సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వానికి ఒక నివేదికను అందించనున్నట్లు తెలిపారు. జనాభా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో స్థానం కల్పించాలని నామినేట్ పదవుల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. మున్నూరు కాపు కార్పొరేషన్ కి చైర్మన్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కాపు కార్పొరేషన్ కి మూడు వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు.
జిల్లా కేంద్రాల్లో మున్నూరు కాపుల భవనాలు నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో మున్నూరు కాపులు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సన్నీరు మురళి, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండ్ల కోటయ్య,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నూనె సులోచన, పట్టణ ఉపాధ్యక్షులు కంబాల ప్రసాద్, పొనుగోటి సైదులు, గురవా రావు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరునికి విశేష పూజలు చేసిన

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల గాలయ్య..

### ప్రాంత ప్రజలను సుఖ సంతోషాలతో చూడవయ్యా గణపయ్య..



ప్రజావినికిడి,(కొత్తపేట):ఎల్బీనగర్ శ్రీనివాస కాలనీ కొత్తపేట డివిజన్ లోనిశ్రీనివాస కాలనీయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులుఏర్పుల గాల్లయ్యఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి విశేష పూజలు చేసిన ఏర్పుల గాలయ్యపూజ అనంతరం ఏర్పుల గాలయ్య మాట్లాడుతూ, విగ్నేశ్వరుని కృప కటాక్షం ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజల పైవిగ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ విగ్నేశ్వరునికి ఈ పూజ సందర్భంగా వేడుకున్నానని ఏర్పుల గాలయ్య అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో అంబాల మల్లేష్ గౌడ్ వట్నాల విశ్వేశ్వరరావు సంపత్ గౌడ్ కమలాకర్ బాలాజీ గైక్వాడ్మల్లెపక యం.యాదగిరి,సత్యనారాయణ,బాలు పృథ్వీరాజ్ సాయి బచ్చి చింటూ ప్రవీణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## లంబోదరుడి లడ్డు కైవసం చేసుకున్న దిలీప్ దంపతులు..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
కాలేజీ రోడ్డు జై భవాని యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి చేతిలోని లడ్డును 1,61,000 రూపాయలకు హెచ్.పీ గ్యాస్ ప్రోపరేటర్ దిలీప్ కైవసం చేసుకున్నారు.

# ప్రధానమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా సరోజినీ కంటి ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

## : పాల్గొన్న గౌతమరావు గౌతమ్ రావు ఎడెల్లి అజయ్..







ప్రజావినికిడి, (నాంపల్లి):సెప్టెంబర్ 17: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నాంపల్లి నియోజకవర్గంలోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో నిర్వహించిన పండ్ల పంపిణీ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డాక్టర్ఎన్ గౌతమ్ రావు విచ్చేసిన ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి జన్మదిన సందర్భంగా ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రధాన మంత్రి దేశంలో కొత్త స్టార్ట్ ట్రప్స్ కు అధిక ప్రాధాన్యతరిస్తూ యువతని ఎంటర్ప్రెన్యూర్ గా తీర్చిదిద్దడములో నిమగ్నమై ఉన్నందున వారికి కృతజ్ఞతలు తెలుపుతూ యువత స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు భుజంగర్, సుమంత్,సందీప్ సాయి,కిలారి మనోహర్,పవన్ కుమార్,మాజీ కార్పొరేటర్ బంగారీ ప్రకాష్,చిట్టి శ్రీధర్, అనిల్ కుమార్,రాకేష్, ఆనంద్,నరేష్, చంద్రమోహన్,విజయ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ భవన్ లో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు...

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విహెచ్,మిద్దెల జితేందర్..



ప్రజావినికిడి, (హైదరాబాద్): సెప్టెంబర్ 17,గాంధీభవన్ లో మంగళవారం విలీన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలోటీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్,మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సేవాదల్ చీఫ్ మిద్దెల జితేందర్,డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొక్క చెన్నారెడ్డి,కోట్ల శ్రీనివాస్ ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ పల్లిలో భగత్ సింగ్ కాలనీ ఫిలిం నగర్ గణేష్ నిమజ్జనం

## పూజ నిర్వహించిన మామిడి నర్సింగ్ రావు..





ప్రజావినికిడి, (హైదరాబాద్): సెప్టెంబర్ 17: భగత్ సింగ్ కాలనీ, ఫిలింనగర్ గణేశునికి నిమజ్జన కార్యక్రమం కొత్తకోట సమీపంలోని బీచుపల్లి నదిలో జరిగింది. అంతకుముందు ఫిల్మ్ నగర్ 18 బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు పూజలు నిర్వహించి గణేషన్ కి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు సహదేవ్, రామచందర్, నాగరాజ్,శేఖర్,ఫిల్మ్ నగర్ వినాయక విగ్రహ దాత జుజ్జువరపు రవి పలువురు బస్తీ వాసులు నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కొత్త ఎన్నికల కమిషనర్




హైదరాబాద్, సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
తెలంగాణ ఎన్నికల కమిషనర్గా రిటైర్ ఐఏఎస్ ఆఫీసర్ రాణి కుముదిని నియమితులయ్యారు. ప్రస్తుత ఎన్నికల కమిషనర్ పార్థసారథి పదవీకాలం ఈ నెల 8న ముగిసింది. దాంతో ఆయన స్థానంలో రాణి కుముదినిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్లు ఆమె ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా, 1988 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన కుమిదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హెూదాల్లో పనిచేశారు.
కేంద్ర సర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు పదవీ విరమణ చేశారు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్త ఎన్నికల కమిషనర్ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.

# హాజీపల్లీ గ్రామం లో భారీగా వేలంలో గణనాథుడి లడ్డు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
భజనకోట దగ్గర ప్రతిస్థాపించిన వినాయకుడి దగ్గర 11రోజులు పూజలు అందుకున్న వినాయకుని లడ్డు వేలం పాట లో కైవసం చేసుకున్నావారు సింగారం సుదర్శన్ 2,01,000/- రూపాయలకు లడ్డుని దక్కించుకున్నాం

# అయోధ్య బాలరాముడికి దుబ్బాక వస్త్రాలతో అలంకరణ



హైదరాబాద్, సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
అయోధ్య బాలరాముడిని తెలంగాణలోని దుబ్బాకలో తయారైన వస్త్రాలతో అలంకరించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో తయారైన చేనేత వస్త్రాన్ని బాలరాముడికి అలంకరించారు. నాలుగు రోజుల పాటు చేనేత మగ్గంపై కార్మికులు లియా లెనిన్ జరీ అంచుతో కూడిన 15 మీటర్ల తెలుపు రంగు వస్త్రాన్ని తయారు చేశారు.ఢిల్లీకి చెందిన ముక్తిర్ ఫ్యాషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్త్రాలను సేకరించి అయోధ్య బాలరాముడి ఆలయానికి అందిస్తోంది. ఈ కంపెనీ నెలన్నర క్రితం దుబ్బాక హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సంప్రదించింది.దీంతో వీరు 15 మీటర్ల తెలుపు రంగు వస్త్రాన్ని సిద్ధం చేసి... ముక్తిర్ ఫ్యాషన్స్ ఇండియాకు అందించారు. దీనిని ఆలయానికి అందించారు. అయోధ్య ఆలయ అర్చకులు ఈరోజు బాలరాముడిని ఈ వస్త్రంతో అలంకరించారు.

# లంబోదరుడి కరుణా కటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలి..

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..

### వెలిజర్ల గ్రామంలో గణేష్ లడ్డు1.51.000 వేల రూపాయలకు లడ్డు దక్కించుకున్న బిఆర్ఎస్ యువ నేత సంతోష్ నాయక్..



ప్రజావినికిడి,(నందిగామ):
భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి నిమర్జనం కార్యక్రమం వెరిజర్ల గ్రామంలో ఘనంగా జరిగింది.నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నవీన్ రెడ్డి నందారం అశోక్ యాదవ్ దినేష్ సాగర్ ప్రత్యేకంగా హాజరయ్యారు.వెలిజర్ల గ్రామంలో గణేష్ లడ్డు1.51.000 వేల రూపాయలకు లడ్డు దక్కించుకున్న బిఆర్ఎస్ యువ నేత సంతోష్ నాయక్ వెలిజర్ల గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో లంబోదరుడి పూజలు అట్టహాసంగా జరుగుతున్నాయి. హనుమాన్ దేవాలయ గణేశ్ మండపాల ముందు ఆటపాటలతో అలరిస్తున్నారు. ఊరువాడా మండపాల వద్దకు చేరి విఘ్నాలు తొలగించమంటూ విఘ్నేశ్వరుడిని వేడుకుంటున్నారు. పార్వతి తనయుడికి ఇష్టమైన ప్రత్యేక వంటకాలతో నిమజ్జనం కోసం వచ్చిన భక్తులకు నైవేద్యం సమర్పించారు. నవరాత్రులు ముగింపు దశకు చేరుకున్న వేళ ఎక్కడికక్కడ మండపాల నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. వెలిజర్ల భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. లడ్డు వేలంపాట సందర్భంగా జీడిగడ్డ తండావాసులు యువ నాయకులు పద్మావత్ సంతోష నాయక్ 1.51.000 రూపాయలకు లడ్డును దైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ నాయక్ మాట్లాడుతూ, లంబోదరుడి కరుణాకటాక్షాలు ప్రజలకు ఉండాలని ఎల్లవేళలా సుఖశాంతులతో జీవించాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.

# సరిపడా నిల్వలు ఉన్నాయి... వంట నూనె ధరలు పెంచవద్దు: కేంద్రం



హైదరాబాద్, సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
నాలుగైదు రోజులుగా వంట నూనెల ధరలు పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. నూనె ధరలు పది శాతానికి పైగానే పెరిగినట్టు తెలుస్తోంది. దీంతో వినియోగదారులు నూనెను కొనాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ధరలు ఇంకా పెరుగుతాయా? తగ్గే అవకాశం ఉందా? అని వ్యాపారులు కూడా ఆందోళనలో ఉన్నారు.
ఇందుకు ప్రధాన కారణం వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచడమే కారణం. దీంతో దిగుమతులు తగ్గి దేశీయ మార్కెట్లో నూనె ధరలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నూనె ధరలపై సంబంధిత అసోసియేషన్లకు కీలక సూచనలు చేసింది.దిగుమతి సుంకం పరిస్థితిని అదనుగా తీసుకొని వంట నూనెల ధరలు పెంచవద్దని సంబంధిత సంస్థలకు కేంద్రం సూచించింది. తక్కువ సుంకానికి ఇప్పటికే దిగుమతి చేసుకున్న వంట నూనెల నిల్వలు సరిపడా మొత్తం మన వద్ద ఉన్నాయని మోదీ ప్రభుత్వం వెల్లడించింది. మన వద్ద దాదాపు 30 లక్షల టన్నుల స్టాక్ ఉందని, ఈ స్టాక్ మరో 45 నుంచి 50 రోజులకు సరిపోతుందని తెలిపింది. కాబట్టి ధరలు పెంచవద్దని సూచించింది.చౌక దిగుమతుల కారణంగా మన దేశంలో నూనె గింజల ధరలు పడిపోతున్నాయి. దీంతో మన దేశంలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రైతులకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్రం ఇటీవల వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచింది. ముడి పామాయిల్, సోయాబిన్, సన్ ఫ్లవర్ నూనెపై ఇప్పటి వరకు దిగుమతి సుంకం లేదు. అయితే మన రైతులకు ప్రయోజనం చేకూర్చే ఉద్దేశంతో ఈ నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతానికి పెంచింది. పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ పై 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. వీటిపై అగ్రికల్చర్ సెస్ కూడా వర్తిస్తుంది. ఈ క్రమంలో ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# అక్టోబర్1 నుంచి కొత్త మద్యం పాలసీ

- కొత్త మద్య విధానంపై కమిటీ కసరత్తు
- వివిధ రాష్ట్రాల పాలసీల వివరాలు సేకరణ
- సిఎం చంద్రబాబుతో చర్చించిన కేబినేట్ కమిటీ
- గతంలో జె బ్రాండ్‌తో రాష్ట్ర ఆదాయం దోపిడీ
- నేడు కేబినేట్ ముందుకు మద్యం విధానం
- వివరాలు వెల్లడించిన మంత్రుల కమిటీ



అమరావతి,, సెప్టెంబర్ 17,ప్రజావినికిడి: ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 1 నుంచి ఏపీలో కొత్త మద్యం విధానం అమల్లోకి రానుంది. కొత్త మద్యం విధానంపై కీలక విషయాలను మంత్రివర్గ ఉపసంఘం మీడియా సమావేశంలో వెల్లడించింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులైన మంత్రులు కొల్లురవీంద్ర, నాదెండ్ల మనోహర్
,సత్య కుమార్, కొండపల్లి శ్రీనివాస్‌లు సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. 6 రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలను పరిశీలించామని వారు తెలిపారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయిస్తామన్నారు. కొత్త మద్యం పాలసీని బినెట్ ముందుపెడతామన్నారు. గత ప్రభుత్వంలో మద్యం ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. మద్యం రేట్ పెరగడంతో పేదలు గంజాయికి అలవాటుపడ్డారన్నారు. తక్కువ ధరకే నాణ్యమైన మద్యం ఇస్తామని మంత్రివర్గ ఉపసంఘం పేర్కొంది.ఏపీలో మద్యం విధానం పై ఏర్పాటైన సబ్ కమిటీ అయిదుగురు మంత్రులతో సీఎం ఏర్పాటు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గతంలో మద్యం వ్యవస్థను వారి గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి ఎక్సైజ్ వ్యవస్థను నాశనం చేశారని ఆయన అన్నారు. 70 శాతం మందితో ఎస్‌ఈబీ అని పెట్టి ఎన్‌ఫోర్స్‌మెంట్ లేకుండా చేశారన్నారు. ప్రభుత్వ షాపుల్లో జే బ్రాండ్‌లను మాత్రమే అందుబాటులో ఉంచి విచ్చలవిడిగా దోచేశారని ఆరోపించారు. మద్యపాన నిషేదం అని దశలవారీగా ఎత్తేస్తామని చెప్పి పదేపదే మాటమార్చారన్నారు. విపరీతమైన రేట్లు పెట్టి సామాన్యులను అప్పులు పాలు చేశారని.. సామాన్యుల ఆదాయాన్ని దోపిడీ చేశారని విమర్శించారు. ఈ దోపిడీ ఆదాయం వారి జేబుల్లోకి వెళ్ళిపోయిందని.. అర్హత లేని వ్యక్తిని డిప్యూటేషన్‌పై తెచ్చి దోచేశారని ఆరోపించారు. నాసిరకం అయిన బ్రాండ్స్ తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకున్నారని, చాలామంది అనారోగ్యం పాలయ్యి చాలామంది మృత్యువాత పడ్డారని అన్నారు. డిస్టలరీల వ్యవస్థను మొత్తం వారి చేతుల్లోకి తీసుకున్నారు. షాపులలో 150 ది ఉండా 200 ది ఉండా అని అడగాల్సి వచ్చింది. నాశిరకం మద్యం తాగలేక నాటుసారా, ఎన్‌డీపీఎల్‌లకు వెళ్లిపోయారు.తెలంగాణ, తమిళనాడు, ఒడిశా నుండి ఎక్కవ మద్యం రాష్ట్రానికి వచ్చింది. 1994 తరువాత ఏపీలో పాలసీ దేశానికే ఆదర్శం అయ్యింది. ఇప్పడు ఆరు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ పాలసీ, టాక్సేషన్ విధానంపై అధ్యయనం చేశాం. కల్లుగీత కార్మికులకు 10శాతం షాపులు ఇస్తామని చెప్పాము. ఈరోజు నాల్గవ సమావేశం అయ్యింది. రేపు క్యాబినెట్ ముందు మా ప్రతిపాదనలను సరసమైన ధరలకు నాణ్యంమైన మద్యం అందించాలని నిర్ణయించాం. రేట్లు పెంచడం వల్ల చాలామంది గంజాయికి, డ్రగ్స్‌కు డైవర్ట్ అయ్యారు.మరోవైపు మద్యం నియంత్రణకు కొంత ఫండింగ్ ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మద్యం విధానంపై క్షేత్రస్థాయిలో వివిధ సంఘాల నుంచి నివేదికలు తెప్పించుకున్నామని, క్యాబినెట్‌లో తమ నివేదికలను సమర్పిస్తామని మంత్రులు తెలిపారు. ఏపీలో నూతన మద్యం విధానంపై సీఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. గత పాలకులు జే బ్రాండ్ మద్యం తీసుకువచ్చారు. మద్యపానం నిషేధమని మాయమాటలు చెప్పి సొంత బ్రాండ్లు ప్రవేశపెట్టారు. మల్టీ నేషనల్ బ్రాండ్లు రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆదాయం పాలకుల జేబుల్లోకి వెళ్లింది. అర్హత లేని వ్యక్తిని డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి వ్యవస్థను భ్రష్టుపట్టించారు. నాసిరకం బ్రాండ్లు తెచ్చి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడారు. గత ప్రభుత్వ తప్పుడు విధానాలతో రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయింది. గతంలో ఎక్సైజ్ పాలసీని జేబులు నింపుకోవడానికే వాడుకున్నారు. భవిష్యత్తులో వచ్చే ఆదాయంపై కూడా అప్పులు తెచ్చారు. నాణ్యత లేని మద్యం సరఫరా చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడారు. ఆడబిడ్డల పుస్తెలతాళ్లు తెగడంతో వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రజారోగ్యం దృష్ట్యా కొత్త ఎక్సైజ్‌విధానం రావాలని అన్నారు. వివిధ రాష్ట్రాల్లోఅనుసరిస్తున్న విధానాలను ఉన్నతాధికారులు తెలిపారు. ఆరు రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారాన్ని అందజేశారు. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై సీఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం.అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు.

## అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్

### ఇంటర్నెట్‌తో పాటు కేబుల కనెక్షన్ - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి



కరీంనగర్, సెప్టెంబర్ 17,ప్రజావినికిడి: : కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి ఇంటర్నెట్ కనెక్షన్ల సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్టు హౌస్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్‌ని విస్తరించి 20 ఎంబీ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందించాలని ఐటీ శాఖ కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాలను పైలెట్‌గా ఎంపిక చేసుకున్నామని, ఈ గ్రామాల్లో పూర్తి స్థాయిలో నెట్‌వర్క్ విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ పైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెట్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ మూడు గ్రామాల్లో 360 డిగ్రీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి సీసీ కెమెరాలు అమర్చుతున్నామన్నారురెండు నెలల్లో పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడ ఎదురయ్యే మంచి చెడులను, సాంకేతిక పరమైన లోపాలను గుర్తించి, ఇంకా ఎలాంటి సదుపాయాలు కల్పిస్తే బాగుంటుందా అనే విషయాలను పరిశీలిస్తున్నామన్నారు

## హైదరాబాద్ విలీనంలో బీజేపీకి ఎలాంటి పాత్ర లేదు

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్: సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
దేశ స్వాతంత్ర్య పోరాటం, హైదరాబాద్ విలీనంలో బీజేపీకి ఎలాంటి పాత్ర లేదని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు.
మంగళవారం గాంధీభవన్‌లో 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం'ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మహేశ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని ఆరోపించారు. హైదరాబాద్ విలీనంలో పాత్ర లేని బీజేపీ.. కాంగ్రెస్ పార్టీకి నీతులు చెప్పాల్సిన అవసరంలేదని హితవు పలికారు.
స్వాతంత్ర్యానంతరం అన్ని సంస్థానాలను దేశంలో అంతర్భాగం చేయాలని అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్‌ను ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ కోరారన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు బీజేపీతో ఎలాంటి సంబంధంలేదని స్పష్టం చేశారు. నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం చేశారని, జనసంఘ్, బీజేపీల ఆచూకీ ఎక్కడా లేదన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటును వ్యతిరేకించడం బీఆర్‌ఎస్‌కు తగదని మహేశ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఏర్పాటుకు కారణమైన సోనియాగాంధీ కుటుంబాన్ని కించపరచడం బీఆర్‌ఎస్ నీతిమాలిన చర్యలకు పరాకాష్టఅని విరుచుకుపడ్డారు.తొమ్మిదేళ్లలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించామని చెప్పారు. హైదరాబాద్ విలీన దినం సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలన దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని మహేశ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి, టీజీయూఎఫ్‌ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, టీపీసీసీ నేతలు బొల్లు కిషన్, మత్స వరలక్ష్మి, కోట్ల శ్రీనివాస్, మిద్దెల జితేందర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క నియోజకవర్గంలో తొలి కంటెయినర్ ప్రభుత్వ స్కూల్



ములుగు సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
మంత్రి సీతక్క ములుగు నియోజకవర్గంలో ప్రభుత్వ కంటెయినర్ స్కూల్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో తొలిసారి ఏర్పాటు చేసిన ఈ స్కూల్‌ను సీతక్క నేడు ప్రారంభించారు. జిల్లాలోని కన్నాయిగూడెం మండలం కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామంలో ప్రస్తుతం గుడిసెలో ఉన్న పాఠశాల శిథిలావస్థకు చేరడంతో కంటెయినర్ పాఠశాలను ఏర్పాటు చేశారు.ఇక్కడ కొత్త పాఠశాల భవనానికి అటవీ అధికారులు అనుమతులు ఇవ్వలేదు. దీంతో మంత్రి సీతక్క కంటెయినర్ పాఠశాలకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు, తాడ్వాయి మండలంలో కంటెయినర్ ఆసుపత్రిని మంత్రి అందుబాటులోకి తీసుకువచ్చారు.స్థానిక ప్రజల అభివృద్ధి కోసం అటవీ నిబంధనలను సరళతరం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అనుగుణంగా అటవీ చట్టంలో మార్పులు చేయాలని కోరారు. తాగునీటి పైపులు, విద్యుత్ లైన్లు, రోడ్లు, ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు అటవీ నిబంధనలు ఆటంకంగా మారినట్లు తెలిపారు. ఆదివాసీలకు కనీసం విద్య, వైద్య సేవలు అందేలా అటవీ చట్టంలో మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరారు. మైనింగ్ కోసం నిబంధనలు సడలిస్తున్న కేంద్రం... ప్రజా సంక్షేమం కోసం నిబంధనలు సరళతరం చేయకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు.

# 'ఆసియా' విజేతగా భారత హాకీ జట్టు

### ఆసియా చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలుచుకున్న భారత్ - ఫైనల్లో 1-0తో చైనాపై గెలుపు
### ఐదో సారి టైటిల్ కైవసం - పాకిస్తాన్‌కు మూడో స్థానం



సెప్టెంబర్ 17,ప్రజావినికిడి:
డిఫెండింగ్ చాంపియన్ హోదాకు తగినట్టుగానే టోర్నీలో ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ జయకేతనం ఎగురవేసిన భారత హాకీ జట్టు ఆసియా చాంపియన్స్ ట్రోఫీ (ఏసీటీ)లో వరుసగా రెండోసారి విజేతగా నిలిచింది.
టైటిల్ హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్‌కు చైనాతో తుదిపోరు అందరు అనుకున్నంత సులువుగా సాగలేదు.
భారత్ స్థాయికి ఏమాత్రం సరితూగని చైనా ప్రతి క్వార్టర్‌లోనూ ఊహించని విధంగా ప్రతిఘటించింది. దీంతో భారత్ గోల్ చేసేందుకు ఆఖరి క్వార్టర్ దాకా నిరీక్షించక తప్పలేదు. చివరకు జుగ్‌రాజ్ చేసిన గోల్‌తో టీమిండియా ఏసీటీలో ఓవరాల్‌గా ఐదో టైటిల్‌ను కైవసం చేసుకుంది.హులుంబుయిర్: పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలిచిన భారత హాకీ జట్టు ఆసియా చాంపియన్స్ ట్రోఫీ (ఏసీటీ)లో వరుసగా రెండోసారి విజేతగా నిలిచింది. చైనాలో జరిగిన ఈ ఈవెంట్‌లో పరాజయం ఎరుగని టీమిండియా జైత్రయాత్ర టైటిల్ నిలబెట్టుకునేదాకా అజేయంగా సాగింది. మంగళవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ టీమిండియా 1-0తో చైనా జట్టుపై గెలిచి టోర్నీ చరిత్రలో ఐదోసారి చాంపియన్‌షిప్‌ను సాధించింది.
ఇప్పటి వరకు 8 ఏసీటీ ఈవెంట్లు జరిగితే ఇందులో అత్యధికంగా ఐదుసార్లు భారత్ 2011, 2016, 2018 (పాక్‌తో కలిసి సంయుక్త విజేత), 2023లలో విజేతగా నిలవడం విశేషం. డిఫెండర్ జుగ్‌రాజ్ సింగ్ ఆఖరి క్వార్టర్‌లోని 51వ నిమిషంలో చేసిన ఫీల్డ్ గోల్‌తో భారత్ విజయం సాధించింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో గానీ, ఆటతీరులో గానీ సాటిరాని చైనా జట్టు ఫైనల్లో హర్మన్‌ప్రీత్ సేనకు ఊహించని విధంగా పోటీ ఇచ్చింది.ఈ టోర్నీలో లీగ్ దశ పోటీల్లో 3-0తో చైనా, 5-1తో జపాన్, 8-1తో మలేసియా, 3-1తో కొరియా, 2-1తో పాకిస్తాన్‌లను ఓడించిన భారత్ సెమీస్‌లో 4-1 కొరియాను ఓడించి టైటిల్‌పోరుకు చేరింది. దీంతో సులువైన ప్రత్యర్థి చైనాపై కనీసం రెండు, మూడు గోల్స్ తేడాతో విజయం ఖాయమని విశ్లేషకులు, అభిమానులు భావించారు.కానీ వారి అంచనాలన్నీ తారుమారయ్యాయి. తుదిపోరులో కేవలం ఒకే ఒక్క గోల్ తేడాతో భారత్ గెలిచింది. చైనా డిఫెండర్లు భారత స్ట్రయికర్లను సమర్థంగా నిలువరించారు. దీంతో ఈ టోర్నీలోనే అతి తక్కువ గోల్స్ తేడాతో, భారత్ గెలిచిన మ్యాచ్ ఇదే కావడం గమనార్హం!చైనా డిఫెండర్ల ఆటతీరు భారత ఫార్వర్డ్ లైన్‌కు గోడకట్టినట్లుగా సాగింది. మూడు క్వార్టర్ల పాటు ప్రత్యర్థి రక్షణ శ్రేణి భారత సేనను సమర్థవంతంగా నిలువరించింది. భారత్ ప్రత్యర్థి గోల్ పోస్ట్ లక్ష్యంగా చేసిన దాడులన్నీ చైనా ఆటగాళ్ల పోరాటపటిమతో విఫలమయ్యాయి. నిజానికి ఇప్పటివరకు ఎన్నో ఫైనల్స్ ఆడిన చరిత్ర భారత్‌ది కాగా... చైనాకు మాత్రం ఇది రెండో టైటిల్ పోరు. 2006 ఆసియా క్రీడల ఫైనల్లో చైనా 1-3తో కొరియా చేతిలో ఓడింది.
ఫైనల్స్ మ్యాచ్‌ల అనుభవం తక్కువే అయినా ప్రదర్శనతో చైనా ఆకట్టుకుంది. ఆట ఆరంభం నుంచి భారత స్ట్రయికర్లను ఎక్కడికక్కడ నిలువరించడంతో రాజ్ కుమార్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్, నీలకంఠ శర్మ తొలి క్వార్టర్‌లో కొట్టిన టార్గెట్ షాట్లు నిర్వీర్యమయ్యాయి. రెండో క్వార్టర్‌లోనూ ఇదే ఆటతీరు కొనసాగింది. 27వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచేందుకు సుఖ్‌జీత్ సింగ్, హర్మన్‌ప్రీత్‌లు చేసిన ప్రయత్నాల్ని చైనా గోల్‌కీపర్ వాంగ్ వీహావా చాకచక్యంగా అడ్డుకున్నాడు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న వారు మాకు ఫిర్యాదు చేయండి..

### జానీ మాస్టర్ పై చర్యలుంటాయి..
### తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కామర్స్ ప్రకటన..



తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్యానెల్ వాళ్లు మహిళా కొరియోగ్రాఫర్ నుండి వచ్చిన ఫిర్యాదును స్వీకరించినట్టు తెలిపారు. తెలుగు ఫిల్మ్ %డ% టీవీ డ్యాన్సర్స్ %డ% డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో ప్రముఖ కొరియోగ్రాఫర్ మీద వచ్చిన ఈ ఫిర్యాదును పరిష్కరించడానికి కమిటీని ఏర్పాటు చేశామన్నారు.ప్రస్తుతం ఈ ఫిర్యాదు విచారణ ప్రక్రియలో ఉందన్నారు. అంతేకాదు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్.. ఆయనపై ఆరోపణల నేపథ్యంలో విచారణ పూర్తయ్యే వరకు ఆయన్ని ఆ పదవి నుంచి తప్పిస్తున్నట్టు కమిటీ మధ్యంతర నివేదికను ఇవ్వడం జరిగింది.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్- లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ లో . దామోదర్ ప్రసాద్,. సెక్రటరీ కన్వీనర్, ఝాన్సీ, చైర్‌పర్సన్, ఇంటర్నల్ సభ్యులు: తమ్మారెడ్డి భరద్వాజ, సుచిత్రా చంద్రబోస్, వివేక్ కూచిభొట్ల, ప్రగతి మహావాది

ఎక్స్ టర్నల్ సభ్యులు: రామలక్ష్మి మేడపాటి, సామాజిక కార్యకర్త మరియు మీడియా నిపుణురాలు, కావ్య మండవ, న్యాయవాది, POSH నిపుణురాలు

ఏదైనా లైంగిక వేధింపుల ఫిర్యాదుల విషయంలో మహిళలు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను సంప్రదించవచ్చని కోరింది. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసుల బయట కంప్లైంట్ బాక్స్ ఉంటుంది. ఎవరైనా ఫిర్యాదు చేయదలుచుకున్న వారు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల మధ్య కంప్లైంట్ చేయవచ్చు.అంతేకాదు కంప్లైంట్ నిమిత్తమై మమ్మల్ని పోస్ట్ లేదా కొరియర్ ద్వారా క్రింది చిరునామాకు పంపవచ్చునని ఓ అడ్రస్ మెన్షన్ చేశారు.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, డా. డి. రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 096. ఫిర్యాదులను నమోదు చేయడానికి ప్రత్యేక ఫోన్ నంబర్ వాట్సాప్ లేదా టెక్స్ట్ నెం. 9849972280, ఈమెయిల్ ఐడీ: **complaints@telugu-filmchamber.in**

# ధనుష్ దర్శకత్వంలో మరో సినిమా!



తమిళ కథానాయకుడు ధనుష్ నటనలోనే కాకుండా దర్శకత్వంలో కూడా తన ప్రతిభను చూపిస్తున్నాడు. ఇటీవల ఆయన నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'రాయన్'తో మంచి ప్రశంసలే అందుకున్నాడు. ప్రస్తుతం నటుడిగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోన్న పలు ప్రాజెక్టులతో ధనుష్ బిజీగా వున్నాడు. ఈ కోలీవుడ్ కథానాయకుడు తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర అనే చిత్రంలో కూడా నటిస్తున్నాడు. అక్కినేని నాగార్జున ఈ చిత్రంలో ముఖ్యపాత్రను చేస్తున్న సంగతి తెలిసిందే. రష్మిక మందన్న ఈ చిత్రంలో హీరోయిన్. తెలుగు నిర్మాణ సంస్థ ఏషియన్ ఫిలిమ్స్ పతాకంపై సునీల్ నారంగ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా 'రాయన్'తో అందరి మెప్పు పొందిన ధనుష్ ఇదే ఎనర్జీతో మరో చిత్రంలో నటించడానికి అంగీకరించాడు. రా అండ్ రస్టిక్ ఫిల్మ్‌గా తెరకెక్కించిన రాయన్ చిత్రం కమర్షియల్‌గా ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా దర్శకుడిగా ధనుష్ మేకింగ్‌కు, యాక్టింగ్‌కు మంచి మార్కులే పడ్డాయి. కాగా ధనుష్ తాజా సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన మంగళవారం వెలువడింది. డాన్ ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణ సంస్థలో ఆయన తన కెరీర్‌లో 52వ చిత్రాన్ని అంగీకరించాడు. అయితే ఈ చిత్రానికి ఎవరు దర్శకత్వం వహించనున్నారు... ఎలాంటి కాన్సెప్ట్‌తో ఈచిత్రం రాబోతుందనే వివరాలు తెలియాల్సి వుంది. అయితే ఈ చిత్రం కూడా నటుడు ధనుష్ దర్శకత్వంలోనే రూపొందే అవకాశం వుందని కోలీవుడ్ సినీ వర్గాలు అంటున్నాయి.

# ఇండస్ట్రీలో నేను సేఫ్..

### శ్రద్ధ శ్రీనాథ్ కామెంట్స్ వైరల్



ఇటీవల కాలం లో సౌత్ ఇండస్ట్రీలో స్టార్ నటులపై లైంగిక ఆరోపణలు సంచలనగా మారి పోతున్నాయి అన్న విషయం తెలిసిందే. మొన్నటి వరకు కేరళ ఇండస్ట్రీలో హేమ కమిటీ నివేదిక ఎంత ప్రకంపనలు సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఎంతోమంది సినీ ప్రముఖులు ఇక తమ సహచర నటి మణులపై పాల్పడిన వేధింపులు అని ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎంతోమంది స్టార్స్ వివాదాల్లో చిక్కుకుంటున్నారు అన్న విషయం తెలిసిందే.ఇలా ఒక్కొక్కటిగా బయటికి వస్తున్న సంచలన నిజాలు చూసి సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ప్రతి ఒక మహిళ కూడా ఇలా వేధింపులు ఎదుర్కొనే ఉంటుంది అని అందరూ అనుకుంటున్నారు. ఇలాంటి సమయంలో హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్ చేసిన కామెంట్స్ కాస్త వైరల్ గా మారిపోయాయి. ఇండస్ట్రీలో ఇలా లైంగిక వేధింపులు పేరుకుపోయాయి అందరూ అనుకుంటూ ఉండగా.. తనకు మాత్రం ఇలాంటి చేదు అనుభవాలు ఎదురు కాలేదు అంటూ హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్ చెప్పకు వచ్చింది.ఇలా కేరళ ఇండస్ట్రీలో లైంగిక వేధింపులపై హేమ కమిటీ రిపోర్టు సంచలనాలు సృష్టిస్తున్న వేళ హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారిపోయాయి. నేను ఇండస్ట్రీలో సురక్షితంగానే ఉన్నాను. ఎలాంటి ఇబ్బంది కలగకపోవడం నా అదృష్టం. కానీ ఇది అందరికీ వర్తిస్తుంది అని మాత్రం నేను చెప్పలేను. వర్క్ ప్లేస్ లో అభద్రత ఉండవచ్చు.ఇప్పటికీ కొంతమంది ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఈ వేధింపులను అరికట్టడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి అంటూ హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్ కామెంట్స్ చేసింది. కాగా ఈమె టాలీవుడ్ లో నాని హీరోగా నటించిన చర్చి మూవీలో నటించగా ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. అప్పటినుంచి ఈమెను టాలీవుడ్ లో నానిహీరోయిన్ అని పిలవడం మొదలుపెట్టారు ప్రేక్షకులు.

# యూఎస్ఏలో దేవర ప్రీమియర్స్ రికార్డ్ బుకింగ్స్





యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం యూఎస్ఏలో కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రిలీజ్ కి ఇంకా 10 రోజులు సమయం ఉంది. మూడు వారాల ముందుగానే యూఎస్ లో 'దేవర' అడ్వాన్స్ బుకింగ్స్ మొదలైపోయాయి. ట్రైలర్ రిలీజ్ కాకుండానే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా 1 మిలియన్ గ్రాస్ కలెక్షన్స్ సొంతం చేసుకొని రికార్డ్ సృష్టించింది. అలాగే సెప్టెంబర్ 26న వేసే స్పెషల్ ప్రీమియర్స్ కోసం 30000 టికెట్స్ ట్రైలర్ రిలీజ్ కి ముందే బుక్ అయ్యాయి. ఇదిలా ఉంటే మూవీ రిలీజ్ కి ఇంకా 10 రోజుల సమయం ఉంది. యూఎస్ లో ప్రీమియర్ షోలకి ఇప్పటి వరకు ఏకంగా 45000 టికెట్స్ బుక్ అయ్యాయని మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు. అలాగే ఓవరాల్ గా ఓవర్సీస్ లో 1.75 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా వచ్చినట్లు తెలుస్తోంది. ఇంకా రిలీజ్ కి సమయం ఉండటంతో ప్రీమియర్ షోలకి 50000 వరకు టికెట్స్ బుక్ అయ్యే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. 'దేవర' ఫస్ట్ ట్రైలర్ కి మంచి స్పందన వచ్చింది. దీంతో మూవీ ప్రీరిలీజ్ నాటికి 'దేవర' సెకండ్ ట్రైలర్ ని కూడా ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ప్లాన్ లో ఉన్నారంట. ఈ సెకండ్ ట్రైలర్ కి మంచి ఆదరణ వస్తే కచ్చితంగా సినిమాకి అడ్వాన్స్ బుకింగ్స్ మరింత ఎక్కువ జరుగుతాయని ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. ఇక జూనియర్ ఎన్టీఆర్ కూడా యూఎస్ లో ప్రీమియర్ షోలకి ప్రత్యేకంగా అటెండ్ అవ్వబోతున్నారు. అక్కడ థియేటర్స్ లో పబ్లిక్ తో తారక్ నేరుగా ఇంటరాక్ట్ అయ్యి సర్ప్రైజ్ ఇవ్వబోతున్నారనే మాట వినిపిస్తోంది.

# కన్నప్ప విధేయుడు..గుర్రం పోస్టర్ విడుదల



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం విడుదల చేస్తున్న అప్డేట్ రోజురోజుకు సినిమాపై అంచనాలు పెంచుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఇప్పటివరకు ఈ కన్నప్ప మూవీలో ప్రధాన పాత్రల్లో నటించిన శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు రిలీజ్ చేయగా అవన్నీ క్యూరియాసిటీని పెంచాయి. ఇక గత సోమవారం అక్షయ్ కుమార్ శివుడి పాత్రకు సంబంధించి ప్రీ లుక్‌ను విడుదల చేశారు. తాజాగా కన్నప్ప నుంచి విష్ణు మంచు మరో స్టన్నింగ్ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో తిన్నడికి అత్యంత విధేయుడైన స్నేహితుడు.. టిక్కిని పరిచయం చేశారు. అయితే ఆ స్నేహితుడు గుర్రం కావడం గమనార్హం. ఇప్పుడు ఈ గుర్రంకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అదేవిధంగా ఈ పోస్టర్‌లో గుర్రంపై విష్ణు మంచు లుక్ అదిరిపోయేలా ఉంది. ఇప్పటికే రిలీజైన కన్నప్ప టీజర్ సినిమా మీద భారీ అంచనాలను పెంచగా డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సత్యదేవ్ జీబ్రా ఫస్ట్ లుక్




సహాయ నటుడిగా కెరీర్ ప్రారంభించి.. జ్యోతిలక్ష్మి సినిమాతో పూర్తి స్థాయి హీరోగా మారాడు సత్యదేవ్ ఆయన సినిమాలు భారీ రేంజ్‌లో హిట్లు కాకపోయినా.. ఉన్నంతలో కాస్త బెటర్‌గానే పర్‌ఫార్మ్ చేస్తుంటాయి. కెరీర్ బిగెనింగ్ నుంచి సత్యదేవ్ కథా బలమున్న సినిమాలనే చేస్తూ వస్తున్నాడు. హీరోగానే కాకుండా మధ్య మధ్యలో కీలక పాత్రల్లోనూ మెరుస్తున్నాడు. ప్రస్తుతం సత్యదేవ్ మూడు సినిమాలను లైన్‌లో పెట్టాడు. అందులో 'జీబ్రా' ఒకటి. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిని ఆకట్టుకుంది. అయితే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని లాక్ చేశారు మేకర్స్. ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ మూవీలో సత్య సూర్య అనే పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్, నటిస్తుంది. పుష్పా సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) ఈ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా ఈ చిత్రాన్ని ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# రెమ్యునరేషన్ పెంచేసిన యానిమల్ బ్యూటీ



చాలా రోజులుగా సోషల్ మీడియాను షేక్ చేస్తున్న భామల్లో టాప్‌లో ఉంటుంది తృప్తి డిమ్రి. యానిమల్ సినిమాలో అందాలు ఆరబోసి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ బ్యూటీ అతి తక్కువ కాలంలోనే బాలీవుడ్‌లో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది. మరోవైపు బ్యాడ్ న్యూజ్ కూడా మంచి వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు బీటౌన్ దర్శక నిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఇదిలా ఉంటే ఈ భామ తన రెమ్యునరేషన్‌ను భారీగా పెంచేసిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం తృప్తి డిమ్రి రూ.6 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచేసిందని ఇన్‌సైడ్ టాక్. కాగా తృప్తి డిమ్రి సక్సెస్ వేవ్‌లో దూసుకెళ్తుండటంతో రెమ్యునరేషన్‌ను అమాంతం పెంచేసిందన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తృప్తి డిమ్రి ఖాతాలో భూల్ భులయ్యా 3, ధడక్ 2, సినిమాలున్నాయి. వీటితోపాటు పలు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613